REGD. NO. 40 A　　విడిప్రతి 0-2-0　　10-8-56 శుక్రవారం

# జమీన్ రైతు

సంపుటి 28 : మేనేజింగుఎడిటర్ : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి : సంచిక 32

# గవర్నరు ప్రసంగంలో క్రొత్తప్రాజెక్టుల ప్రసక్తిలేదు

## విశాలాంధ్రవచ్చి అది స్థిరపడేవరకు భూ సంస్కరణలువుండవన్నమాట

### శిస్తు, నీటి తీరువల హెచ్చింపు

### సర్కారుజిల్లాలలో వరదల బీభత్సం

### ఆంధ్రభావతరంగాలు

ఆంధ్రశాసనసభ చివరిసమావేశం 8 తేది ప్రారంభమైంది. గత ఎన్నికల అనంతరం శాసనసభ రెండుసార్లుమాత్రం సమావేశమైంది. ఇదిమూడవ సమావేశం. ఇక కర్నూలులో కలుసుకోవడమంటూవుండదు — 'చలో హైదరాబాద్'!

ఆఖరు సమావేశంకాబట్టి గవర్నరు త్రివేది గారు సుదీర్ఘమైన వుపన్యాసం గావించారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలన్నింటిని సమగ్రంగా సమీక్షించారు. విశాలాంధ్ర ఏర్పాటు కార్యకలాపాలు; సరిహద్దుల పరిష్కారసమస్య; అభివృద్ధిపథకాలు; ప్రాజెక్టులు; పరిశ్రమలు; వైద్యసహాయం; జిల్లాబోర్డులు; అమ్మకంపన్ను; భూసంస్కరణలు; శాసనసభలో ప్రవేశపెట్టబోవుబిల్లులు మున్నగుఅనేకవిషయాలనుగూర్చి వివరించారు.

కాని యివి జరిగినపనుల సింహావలోకనమే గాని, భావినిగూర్చి ఆశలుకలిగించే విషయం ఒక్కటీలేదని విషయజ్ఞుల విమర్శ. ప్రాజెక్టుల విషయంలో నాగార్జునసాగరము, వంశధార, తుంగభద్ర హైలెవల్ ఛానల్ నుగూర్చి మాత్రమే చెప్పారుగాని, ముందుప్రారంభించబోయే వాటివిషయం ప్రస్తావించలేదు. నావలి — కనుపూరు కాలువను ప్రారంభించవలసిందిగా ఆంధ్రఇర్రిగేషన్ బోర్డు సూచించింది. దీని ప్రస్తావనే గవర్నరు ప్రసంగంలో లేదు. అట్లనే సోమశిల ప్రాజెక్టుమాటగూడా కనుపించదు. వీటిలాతకం విశాలాంధ్రలో నిర్ణయించుకోవలసిందేనన్నమాట.

సరిహద్దు సర్దుబాటులనుగూర్చి గవర్నరు చేసినసూచన సమంజసంగావున్నది. ఈ సూచనకే ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు యిటీవల ప్రకటించివుండినారు. అన్నిరాష్ట్రాలకు వర్తించే విధంగా సూత్రాలు నిర్ణయమైతే, సరిహద్దు సర్దుబాట్లు తీవ్రసమస్యలు గాకుండాపోతవి. భారతప్రభుత్వం వీటిని నిర్ణయించవలసివుంది.

భూ సంస్కరణలనుగూర్చి గవర్నరు ప్రస్తావన చాల అసమగ్రంగా, అసంతృప్తికరంగావున్నది. సుబ్బారావు కమిటీ కృషిని అభినందించడం తప్పితే, భూ సంస్కరణల విషయంలో అనుసరించబోయే విధానమేమిటో సూచించకపోవడం శోచనీయం. దీనినిబట్టి విశాలాంధ్రవచ్చి, అది స్థిరపడేవరకు ఆంధ్ర రాష్ట్రంలో భూ సంస్కరణ లుండబోవని భావించవలసి వుంటుందేమో!

భూమిశిస్తు అన్ని జిల్లాలలో సమానంగా వుండేట్టుచేయుటకు; నీటితీరువను పెంచుటకు; తోటలమీద సర్‌చార్జి విధించుటకు; నాగార్జునసాగర్ ప్రాజెక్టుక్రింద భూముల ధరలు పెరిగిపోకుండా అదుపులో పెట్టుటకు; ఎయిడెడ్ స్కూళ్లను స్వాధీనం చేసుకొనుటకు; మైకావిషయంలో లెక్కకురాకుండా దాచిపెట్టి, రాయల్టీ ఎగవేసేదానికి అవకాశంలేకుండా మైకాదగ్గరవుంచుకొనుటకు, అమ్మకం, రవాణా మున్నగు విషయాల్లో లైసెన్సు పద్ధతిని ప్రవేశపెట్టుటకు; ఆయుర్వేద, హోమియోపతివైద్యులను రిజిస్టరు చేయుటకు మున్నగు అనేకబిల్లులు యీ సమావేశంలో ప్రవేశపెట్టబడుతాయని త్రివేదిగారు చెప్పారు.

ఈ కార్యక్రమమంతా జరగాలకాబట్టి, శాసనసభ సమావేశం దీర్ఘకాలంవుండవచ్చు.

★

ఆంధ్రదేశానికి వెల్లువలబాధ తప్పదంలేదు. మెట్టతాలూకాలవారు నీరులేదని బాధపడుతుంటే, డెల్టాతాలూకాలు—ముఖ్యంగా కృష్ణ, గోదావరి డెల్టాలవారు వరదలతో ఎత్తుబడిపోతున్నారు. తరచు సంభవిస్తున్న యీ కష్టాలను గమనిస్తే, రాయలసీమ వారికి సంధ్య, తీరికి పండ్లే ఒకకోణనిపిస్తుంది.

కృష్ణ, గోదావరుల ప్రవాహం ప్రళయంగా వచ్చింది. గోదావరి జిల్లాలో యీ వెల్లువలవల్ల 10 వేల యకరాల పైరు నష్టమైపోయింది. కృష్ణజిల్లాలో 55 వేల ఎకరాలు నాశనమైంది. గుంటూరు జిల్లాలో 15 వేల ఎకరాలు దెబ్బతిన్నది.

ఈ రెండు నదులు ప్రతిఏటా తీరని నష్టాన్ని కలిగిస్తున్నవి. వీటి బారినుండి రైతులు రక్షింపబడుటకు ప్రభుత్వం శాశ్వత ఏర్పాట్లు చేయడం అవసరం. ఉదాహరణకు — కృష్ణజిల్లాలో, నాయకులు, ప్రజలు నిరంతరం ఆందోళన చేస్తున్న బుడమేరు వరదను అరికడితే; కొల్లేరు ప్రవాహాన్ని నివారిస్తే యింత నష్టం వుండదు. ప్రజాక్షేమమునకు సంబంధించిన యీ విషయాలను రాజకీయాలకు జోడించడంవల్ల యీ విపత్తు కలుగుతున్నది. వరదప్రాంతాల్లో పర్యటించిన ముఖ్యమంత్రి, వుపముఖ్యమంత్రి, వ్యవసాయ మంత్రిగారలు యీ వరద నిరోధక పథకాల అవసరాన్ని గుర్తించారు. ఇవి త్వరగా అమలు జరుగగలవని ఆశించవచ్చునేమో!

★

రీ సెటిల్మెంటు జరిగిన జిల్లాలలో భూమిశిస్తును రూపాయకు 0-2-0 లు; 1920లోగా జరిగిన వాటిమీద 0-1-0 భూమిశిస్తు పెంచుటకు ఆంధ్రప్రభుత్వం నిర్ణయించింది. నీటి తీరువనుగూడా పెంచుటకు నిశ్చయించారు. మెట్టభూములలో ఎకరాకు శిస్తు 10 రూపాయలకు మించనిచోదల, రూపాయకు పావలా; మాగాణీ భూముల పై నాటికి రూ 18-12-0 లు హెచ్చించబడుతుంది. సర్‌చార్జిగూడా మరొక సంవత్సరం విధించుటకు నిశ్చయించారు.

★

యిటీవల ఆంధ్ర రాజకీయరంగం కొన్ని రోజులపాటు ఢిల్లీకి మారింది. వుపముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు ఢిల్లీలో మకాం చేసి విశాలాంధ్ర నిర్మాణసమస్యలు అగ్రనాయకులతో చర్చించారట. పత్రికలలో వెలువడిన ప్రకటన యిదేఅయినా, లోపల జరిగింది కాంగ్రెస్‌పార్టీ నాయకత్వం మున్నగు విషయాలు. నాయకత్వ ఎన్నికలో అగ్రనాయకుల వైఖరి ఎలావుండగలదా అని పరిశీలించడంగూడా వీరి ఢిల్లీయాత్ర వుద్దేశ్యంగా వుంటుంది. లచ్చన్నగారుగూడా అగ్రనాయకులందరిని కలుసుకుని సంప్రతింపులు జరిపారట. రాజకీయాలు ముదురుపాకాన పడినట్లు కర్నూలువార్త. ——

## ఢిల్లీలో నాయకులమంతనాలు

పిల్లల లివరు, స్ప్లీన్ వ్యాధులకు

**జమ్మి వారి 'లివర్ క్యూర్'**

మా ఖాతాదారుల సౌకర్యానికి, లాభానికి ఈదిగువకనుపరిచిన ప్రదేశాలలో ప్రతిమాసం నిర్ణీతతేదీలలో, సలహాలుపొందుటకు మా డాక్టరు అందుబాటులోవుందురు.

గమనిక :- ప్రతిప్రదేశములో సలహా :- ఉదయం 9 గం॥ నుండి 11 గం॥ వరకు సాయంత్రము 3 గం॥నుండి 5 గం॥వరకు

| ప్రదేశము : | తేది : | అడ్రసు : |
|---|---|---|
| తెనాలి: | 12 | ఉదయం కన్యకాపరమేశ్వరీ సత్రం. |
| గుంటూరు | 14 | ,, మెడికల్ స్టోర్సు - కొత్తపేట. |
| మచిలీపట్టణం | 16 | ,, ఆనందఫార్మసీ మందులంగడి, మెయిన్ రోడ్డు. |
| రాజమండ్రి | 19 | ,, ఈశ్వరదాస్ అండ్ కంపెనీ - మెయిన్ రోడ్డు |
| భీమవరం | 20 | ,, ప్రసాద్ సన్సు అండ్ కంపెనీ - మందులషాపు |

జక్ షెడ్ పూరు: ప్రతి నెలలో ఆఖరు ఆదివారం, వుదయం - సాయంత్రము ఆంధ్ర డ్రమెటిక్ అండ్ లిటరరీ సొసైటీ - హాలు.

కరగ్ పూరు : 4 సెప్టెంబరు (ఉ—సా) M/s యునైటెడ్ మెడికల్ స్టోర్సు, కెమిస్టు అండ్ డ్రగ్గిస్ట్ - N. T. E. 155 రైల్వేమార్కెట్.

**జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్సు,**

హెడాఫీసు — మదరాసు.

బ్రాంచీలు :- 132/1, హారిసన్ రోడ్డు — కలకత్తా.

ఓరుగంటివారివీధి — విజయనగరంసిటీ.

గాంధీనగర్ పోస్టు — విజయవాడ-2.

బెజవాడఆఫీసు: 15-8-56 నుండి నాగేశ్వరరావుపంతులురోడ్డులోని 17/329 నెంబరుగల గుండా కృష్ణమూర్తిగారి భవనమునకు మార్చబడును.

